డిసెంబర్‌లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించాం: చంద్రబాబు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 273 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 29 సెప్టెంబర్ 2025

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

### - ముగ్గురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్,సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తుపాకులు గర్జించాయి. చింద్‌ఖేడ్ అటవీ ప్రాంతంలో తూటాల వర్షం కురిసింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు సంభవించాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురుకాల్పులు కాంకేర్ ఎస్పీ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగింది. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.





## నష్టపోనివ్వం..

# కష్టపడనివ్వం..

**మూసీనది పునరుజ్జీవానికి సహకరించండి**

**మహానగర మాయగాళ్ల మాటలు నమ్మకండి : పరివాహక ప్రాంత పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,28(పిసిడబ్ల్యూ న్యూస్):** మూసీనది పరివా హక ప్రాంత పేద ప్రజలను నష్టపోనీవ్వం.. కష్టపడనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మూసీనది అంటే ముగ్గురు అన్నట్టుగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ నది పునరుజ్జీవనానికి పేదలు సహకరించాలని కోరారు. మహానగరంలో మిగతా2లో...



# ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

### - 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ ' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని అన్నారు.దేశ స్వయంసమృద్ధి కోసం స్వదేశీ తయారీ మిగతా2లో...

## పాక్‌తో ఉత్కంఠ పోరు..

# ఆసియా కప్ భారత్ సొంతం




## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు..

# నల్లమల నక్క

**తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నాడు**

**హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులతో బుద్ధి చెప్పాలి**

**కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

**రేవంత్‌రెడ్డి పుట్టిన గడ్డం నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం అచ్చంపేట జన గర్జనలో కెటిఆర్ వ్యాఖ్యలు**




**అచ్చంపేట:సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఉన్నది బిజెపి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని.. నల్లమల్ల పులినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తుతో కృష్ణా నీళ్లను పాలమూరుకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తుంది. దాన్ని అడ్డుకునే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నించారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అ చ్చంపేట జనగర్జన బహిరంగ సభ నిర్వహించారు. మిగతా2లో...

### వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న

# పవన్‌కు పరామర్శ !



**హైదరాబాద్, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చారు. గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌ను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా మిగతా2లో...




# బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

**న్యూఢిల్లీ:సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం మిగతా2లో...



# తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

## హెచ్చరించిన వాతావరణశాఖ..

**హైదరాబాద్, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6కిలోమీటర్ల వరకు విస్తరించి నైరుతి వైపునకు ఎత్తుకు వంగి ఉందని.. ఇది రాబోయే 24గంటల్లో బలహీనపడుతుందని తెలిపింది. ఆదివారం నుంచి మంగళవారం మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా పశ్చిమం వైపు కదులుతూ అక్టోబర్ ఒకటి నాటికి గుజరాత్ తీరం వెంబడి ఈశాన్య అరేబియా సముద్రం మిగతా2లో...

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను

# అందుబాటులో ఉంచండి..

### - అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు



**హైదరాబాద్, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని మిగతా2లో...

# తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

### విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హైకోర్టులో పిటిషన్

### - మృతుల కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పున సాయం - పోలీసుల నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ



**చెన్నై:సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఆదివారం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. కరూర్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో తొక్కిసలాట దుర్ఘటనపై దర్యాప్తు చేయాలని సీబీఐ లేదా సిట్‌ను ఆదేశించాలని కోరింది. జస్టిస్ దండపాణి సమక్షంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ దుర్ఘటనలో 40 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. సోమవారం తమ పిటిషన్‌పై విచారణ జరుగుతుందని టీవీకే నేతలు చెప్పారు.**మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు** తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు విజయ్ ఆదివారం ప్రకటించారు. "మీరు అనుభవిస్తున్న నష్టానికి ఇది పెద్ద మొత్తం కాదు. మీకు జరిగిన నష్టాన్ని మరొకదానితో పూడ్చలేమని నాకు తెలుసు. ఈ సమయంలో మీ పక్కన ఉంటూ, మీ విచారాన్ని పంచుకోవడం నా కర్తవ్యం" అని ఎక్స్ పోస్ట్‌లో విజయ్ తెలిపారు. గాయపడినవారు సత్వరం కోలుకోవాలని ఆకాంక్షించారు. **నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ** కరూర్ బహిరంగ సభ నిర్వహణ కోసం విధించిన కొన్ని నిబంధనలను ఆ పార్టీ ఉల్లంఘించిందని ఏడీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదం చెప్పారు. తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాళ్లు విసరడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు టీవీకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. సభాస్థలిని వేరొక చోటుకు మార్చుకోవాలని తాము చెప్పామని, అందుకు టీవీకే పార్టీ నేతలు అంగీకరించలేదని తెలిపారు. విజయ్ 5 గంటలకుపైగా ఆలస్యంగా సభకు వచ్చారని తెలిపారు.**మృతుల కుటుంబాలకు స్టాలిన్ పరామర్శ..** ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మిగతా2లో...

# ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఆలిండియా రేడియోలో మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు.మహాత్మాగాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించారని ప్రధాని తెలిపారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏండ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్నారు.

# పాక్‌తో ఉత్కంఠ పోరు.. ఆసియా కప్ భారత్ సొంతం

ఉత్కంఠ భరింతగా సాగిన ఆసియా కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దుబాయ్ స్టేడియం వేదికగా పాక్‌తో జరిగిన తుది పోరులో విజేతగా నిలిచింది. పాక్ నిర్దేశించిన 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని (19.1 ఓవర్లకు ఆలౌట్) ఐదు వికెట్‌ల తేడాతో భారత్ దిగ్విజయంగా ఛేదించింది. మొదట్లోనే అభిషేక్ శర్మ, సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్‌ను కోల్పోయి చిక్కుల్లో పడిన భారత్‌ను విజయ తీరాలకు చేర్చడంలో తిలక్ వర్మ కీలకంగా వ్యవహరించాడు. 53 బంతుల్లో 69 పరుగులు చేసి మర్చిపోలేని విజయాన్ని అందించాడు. తిలక్‌తో కలిసి సంజూ శాంసన్ (24), దూబే (33) కీలక భాగస్వామ్యాల్ని నెలకొల్పారు. సరైన సమయంలో దూబే బౌండరీలు సాధించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పాక్ బౌలర్‌లలో ఫహీమ్ అష్రాఫ్ మూడు వికెట్లు, అబ్రార్ అహ్మద్, షహీన్ అఫ్రీదీ చెరో వికెట్ తీశారుమొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్ 146 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా (57), ఫకార్ జమాన్(46) రాణించారు. మొదట్లో పటిష్ఠ స్థితిలో కనిపించిన పాక్ మిడిల్ ఓవర్స్‌లో భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేక కేవలం 146 పరుగులకే చతికిల పడింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఓటమికి చేరువైంది. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ ఏకంగా 4 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించాడు. పాక్ జట్టులో ఫర్హాన్, ఫకార్, సైమ్ (14) మాత్రమే రెండంకెల పరుగులు చేయగలిగారు.

# వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్‌కు పరామర్శ !

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పవన్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నట్లు ఐదు రోజుల క్రితం ఏపీ డిప్యూటీ సీఎం కార్యాల యం ప్రకటన విడుదల చేసింది. వైద్యులు విశ్రాంతి అవసరమని సూచించినప్పటికీ మంగళవారం శాఖాపరమైన అంశాలపై అధికారులతో టెలికాన్ఫరెన్సులు నిర్వహించినట్లు ప్రకటించింది.

# బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

నాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారుఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ ఈసీ పర్యవేక్షణ, క్రమశిక్షణ కింద వీరు పనిచేస్తారని వివరించింది.

# తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కరూర్‌లో పర్యటించారు. టీవీకే బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడినవారిని పరామర్శించారు. తమిళనాడు చరిత్రలో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంత ఎక్కువ మంది ఎన్నడూ మరణించలేదన్నారు. ఇటువంటి విషాదం ఎన్నడూ జరగకూడదన్నారు. ప్రస్తుతం ఐసీయూలో 51 మంది చికిత్స పొందుతున్నారు.

# గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్, 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యా యి. తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 783 పోస్టులకు గానూ 782 పోస్టులకు ఎంపికైన వారి జాబితా ను ప్రకటించింది టీజీపీఎస్సీ. ఒక వెకెన్సీని విత్ హెల్డ్‌లో పెట్టినట్లు అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

(మొదటి పేజీ తరువాయి)

మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సెప్టెంబర్ 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో అక్టోబర్ ఒకటిన ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు.దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ శనివారం నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచామని అధికారులు వివరించారు.

# నష్టపోనివ్వం.. కష్టపడనివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

మహా మాయగాళ్లు ఉంటారనీ, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మాయమాటలు చెప్పి ప్రభుత్వ భూములను అగ్గువ, సగ్గువకు అమ్మితే కొనవద్దని సూచించారు. పేదలకు ఎలా మేలు చేయాలో సూచించాలని కోరారు. హైదరాబాద్ అంబర్‌పేటలో పునరుద్ధరించిన బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం చెరువులో బతుకమ్మలు వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వాములను చేసినప్పుడే బతుకమ్మ పండుగకు నిండుదనం వస్తుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు తన జీవితాశయంగా ఈ కుంట విముక్తి కోసం పోరాడారని గుర్తు చేశారు.హైడ్రా ఏర్పాటు చేసినప్పుడు కొంతమందికి అర్థం కాలేదనీ, మరికొంత మందికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునేందుకే ప్రయత్నం చేశారని విమర్శించారు. హైడ్రా ఏర్పాటు చేస్తే చాలా మంది తమ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఒడిదుడుకులు వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ రెండు సెంటీ మీటర్ల వర్షాన్ని తట్టుకునేందుకు మాత్రమే ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. వర్షం వస్తే గంటలో మూసీ పరివాహక కాలనీలు జలమయ మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా ఈ నగరాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు జీవధారగా ఉన్న మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను విడిపించడం, నాలా లను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమని పునరుద్ఘాటించారు.రాజకీయాలకుతీతంగా మూసీ పునరుజ్జీవా నికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. 'కొంత మందికి పేదరికం ఎక్స్‌కర్షన్ లాంటిది. కానీ తమకు అలా కాదు. పేదరికం విలువ ఏమిటో నాకు తెలుసు' అని సీఎం వివరించారు. అంబర పేట మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు పునరావాసం కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంటకు వి.హన్మంతరావు పేరు పెట్టాలనే స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచనమేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాడు హన్మంతరావు సూచన మేరకే ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చామని గుర్తుచేశారు. ఆయన గౌరవానికి భంగం కలగకుండా సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తామని సీఎం చెప్పారు.

**ఇదొక అద్భుతం ఘట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్**

బతుకమ్మ కుంట పునరుజ్జీవం వంటి అద్భుతం ఘట్టంలో హైడ్రా భాగస్వామికావడం సంతోషకరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. గతంలో బతుకమ్మ కుంట కబ్జాకు గురై మాయమైందన్నారు. కంపచెట్లు, బీర్ల బాటిల్, చెత్త, చెదారంతో నిండిపోయిందని చెప్పారు. ఇక్కడికి రావాలంటే మాస్కులు పెట్టుకుని వచ్చే పరిస్థితులు ఉండేవన్నారు. బతుకమ్మ కుంట మొత్తం 16 ఎకరాల విస్తర్ణంలో ఉండేదనీ, ప్రస్తుతం ఐదెకరాల్లో మాత్రమే చెరువు పునర్జీవం పోసుకుందని వివరించారు. మిగతా భూమిలో పేదలు ఇండ్లు కట్టుకున్నారనీ, సీఎం ఆదేశాలమేరకు హైడ్రా పేదల జోలికి పోలేదని చెప్పారు.హైదరాబాద్‌లో రూ.50వేల కోట్ల విలువైన 900 ఎకరాల భూములను హైడ్రా రక్షించిందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి ఉన్నతాధికారు లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ప్రజా గాయకులు విమలక్క, కనకవ్వ పాటలు పాడి అలరించారు. హైడ్రా రూపొందించిన ప్రత్యేక పాటను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల నక్క

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు కేటీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి రోజుకు మాట మాట్లాడుతున్నారు. ఒక రోజు పేద రైతు కుటుంబానికి చెం దిన వ్యక్తి సీఎం అయితే కేసీఆర్‌కు నచ్చడం లేదని.. మరోసారి మా తాత పోలీస్ పటేల్, మాది చాలా పెద్ద కుటుంబమని చెప్తున్నాడు. ఆయన చూస్తే అతనిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అనిపిస్తుంది. పొద్దున రాము, సాయంత్రం రేమో.. ఇలా ఒక్కరోజులో రెండు విధాలుగా వ్యవహరిస్తున్నాడు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన అచ్చంపేట గడ్డ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని నమ్మకం ఉందనీ ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదిపై రూ. 70 వేల కోట్లు ఖర్చు చేసి ఎత్తు పెంచి.. కృష్ణా జలాలను కిందికి రా కుండా కుట్ర చేస్తుంది. దీనివలన పాలమూరు, నల్గొండకు నీళ్లు రాకుండా అడ్డుకుంటే సీఎం ఏం చేస్తున్నాడని నిలదీశారు.ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన హామీల బకాయి గురించి. కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంచబోతున్నామని తెలిపారు. కేవలం మహాలక్ష్మి పథక కింద ఒక్కో ఆడబిడ్డకు రూ. 55 వేల బకాయి ఉందన్నారు. రైతుబంధు కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లప్పు డు.. రేవంత్ రెడ్డి ఉంటే ఓట్లు పడుతుందని ఆరోపిం చారు. ఢిల్లీలోని కేంద్ర ప్రభు త్వం తనకు అపాయి ంట్మెంట్ ఇవ్వకుండా దొంగలా చూస్తున్నాడని రేవంత్‌రె డ్డి మొసలి కన్నీరు కారుస్తున్నా డు. దొంగను దొంగల ను చూస్తారు. ఓటుకు నో టు కేసులో రూ.50 లక్షల తో దొరికిన దొంగను దొంగలా చూడకుండా మరి ఎలా చూస్తారు. చెప్పులు ఎత్తుకుపోతాడని ఢిల్లీలో అ పాయింట్మెంట్ ఇవ్వడం లేదమోనని చమత్కరించారు.

# డిసెంబర్‌లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం

## స్కిల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం
## సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్,సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతున్న ఫ్యూచర్ సి టీ చరిత్రలో ప్రత్యేక స్థానం సం పా దించుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఫ్యూచర్ సిటీకి కేంద్ర బిం దువుగా నిలిచే డెవలప్మెంట్ భవ నంను డిసెంబర్ లోగా పూర్తి చేస్తా మని, అదే సందర్భంలో స్కిల్ యూ నివర్సిటీని సైతం పూర్తి చేస్తామని సీఎం కీలక ప్రకటన చేశారు. డెవల ప్మెంట్ భవనం పూర్తి కాగానే అ ప్పు డు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపా లు నిర్వహిస్తామని చెప్పారు. ప్ర పంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబ డులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యా లయంలోనే కూర్చుని మాట్లాడు తానని తెలిపారు. ఆనాటి రాజ్యం అవస రాలకు దక్షిణ మూసి అనువైన ప్రాంతంగా గుర్తిం చి 436 సంవత్సరాల క్రితం సుసం పన్నమైన, ప్రపంచ పటంలో స్థానం దక్కించుకున్న హైదరాబాద్ నగరం రూపుదిద్దుకుంది అన్నారు.ఈ నగర నిర్మాణ సమయ ంలో కు లీకుతుబ్షా దేవుని ప్రార్థిస్తూ దేవా న దులన్ని టిని చేపలతో నింపినట్టు నా నగరాన్ని జనాభాతో నిం పండి అని ప్రార్థించాడని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కులి కుతు బ్ షా హై దరాబాద్ నగరాన్ని ఎలా నిలబెట్టా రో.. ఫ్యూచర్ సిటీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ఈరోజు శంకుస్థాపన చేస్తూ పిలుపునిచ్చిం దన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ టెక్నాలజీ తో కూడిన అనేక కా ర్యక్రమా లతో ఫ్యూచర్ సిటీ నిర్మా ణం జరుగుతోంది ఆశీర్వదించమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానంతో అంతా కదిలి వచ్చాం అన్నారు. వారి ఆహ్వానంతో కులీ కుతుబ్ షా నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు.ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు ప్ర పం చానికే తలమానికం కాబోతోంది, ఈ సిటీ ద్వారా ఈ పరిసర ప్రాంత ప్రజ లకు గొప్ప వైద్య, విద్యా సంస్థలు రా బోతున్నాయి అన్నారు. పనుల కో సం దేశ, విదేశాల్లో తిరిగి మంచి శాంతి భద్రతలతో స్థిర నివాసం ఎ క్కడ అంటే ఫ్యూ చర్ సిటీ అని చె ప్పుకునే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉంది అన్నారు. గొప్ప సంకల్ప బ లంతో సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజా ప్రభుత్వం మొదలు పెట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణ కా ర్యక్రమం త్వరితగతిన పూర్తి కావాలని ఆ దేవుని కోరుకుంటున్న ట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సిటీ నిర్మాణంలో ఈ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని, చరిత్రలో నిలిచిపోయే నగరం దేశానికే కాదు ప్రపంచానికే తలమానికం అన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లా డుతూదిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా ప్రపంచంలోని ఇతర నగ రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంక ల్పమని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుంద న్నారు. రాబోయే రోజుల్లో ప్రణా ళి కాబద్ధమైన నగరం అంటే 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం యా వత్తు ఆయన మాటల్లోనే..'లివ్ - లెర్న్ -వర్క్ - ప్లే' అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశా లలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చో ట ఉండేలా అంతర్జా తీయ ప్రమా ణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చే యబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ.ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావ రణానికి ఎలాంటి హాని జరగదు.రేపటి తరాల కోసం, తెలంగాణ కో సం చిత్తశుద్ధితో నిరంత రం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వ ంతో కలిసి నడవా లని ప్రజలకు విజ్ఞప్తి చేస్తు న్నా. మమ్మల్ని ఆశీర్వది ంచాలని కో రుతున్నా. 'భారత్ ఫ్యూ చర్ సిటీ' నిర్మా ణంలో పాలు పంచుకుని... రా ష్ట్రాభి వృద్ధిలో భాగస్వా మ్యం కావాలని ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు.

# విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించాం: చంద్రబాబు



**అమరావతి: సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్టీ కార్యకర్తలైనా.. నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు అని అన్నారు. టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సిఎం టెలికాన్ఫరెన్స్ జరిపారు. సిఎంతో టెలీకాన్ఫరెన్స్ లో గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11మంది వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని, వైసిపి ఎమ్మెల్సీలు సభకు రావడం ఇదేం ద్వంద వైఖరి అని విమర్శించారు. వైసిపి అసమర్థవిధానాలతో ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పెరిగిందని, విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించామని పేర్కొన్నారు. తక్కువ ధరకు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టామని, భవిష్యత్తులో ప్రజలపై రూ. వెయ్యి కోట్ల భారాన్ని తగ్గిస్తున్నామని తెలియజేశారు. జిఎస్టి సంస్కరణలపై ప్రజలకు కార్యకర్తలు వివరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల సమావేశాలు పెట్టి ప్రజలకు వివరించాలని అన్నారు. కూటమి జిఎస్టి సంస్కరణల ఉత్సవ్ ప్రచారం చేపట్టాలని చంద్రబాబు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నిరసన...

### తెలంగాణ రాష్ట్ర మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్..

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూ.. ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూ.. బతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర



ప్రజానీకాన్నీ అదేవిధంగా మహిళలను , రైతులను ప్రతి ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని.. తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను నైవంచనకు గురిచేసిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా.. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు 2500 రూపాయలతో పాటు, కళ్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, రైతుబంధు, ఎరువులు.. ఇలా ఏ విభాగం తీసుకున్న ఏది కూడా పూర్తిగా అమలు చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో.. తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో.. ఉన్నారని. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలందరికీ చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో.. కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్





అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు.. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గంది మహేష్ - మాధవి, ఎడ్ల సరిత- అశోక్, గుగ్గిల్ల జయశ్రీ- శ్రీనివాస్, నక్క పద్మ - కృష్ణ, నందెల్లి రమాదేవి, మఱ్రి భావన- సతీష్, తాటి ప్రభావతి, వాల రమణారావు, కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి, దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, తోటరాముడు, ఏవి రమణ, ఐలేందర్ యాదవ్, దుర్షేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మైనార్టీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నాయకులు నవాజ్ హుస్సేన్, మరియు ఆయా డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

### మతోన్మాద శక్తులను ఓడించడమే భగత్ సింగ్‌కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి

**వరంగల్, సెప్టెంబర్ 29(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వరంగల్ లోని కరీంబాద్ భగత్ సింగ్ విగ్రహం వద్ద ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు. షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ లోని




కరీంబాద్ భగత్ సింగ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భగత్ సింగ్ జయంతి వేడుకల్లో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వాలి ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మస్కా సుధీర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లాదెళ్ల శరత్ యాకుబ్ పాషా జగదీష్ పాల్గొన్నారు .

# ప్రజల మనిషి రంగన్నకు కడసారి వీడ్కోలు....

### పుసులూరి రంగన్న మరణం పార్టీకి తీరని లోటు..

### జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి రెడ్డి

**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ సీనియర్ నేత,మాజీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ పుసులూరీ రంగయ్య అకాల మరణం పార్టీకి తీరని లోటు ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారధి రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ఉమ్మడి కమ్యూనిస్టుల కాలం నుండి తను ప్రజల కోసం పని చేశారని తదనంతర కాలంలో ఎర్ర జండా ను వదలకుండా తనదైన శైలిలో మండలంలో పార్టీని బలోపేతం చేశారని అన్నారు. శనివారం రాత్రి 9 గంటలకు అనారోగ్య కారణాల వల్ల రంగన్న బయ్యారం లో మరణించారని, వారి భార్య భద్రమ్మ అనారోగ్య కారణాల వల్ల నెల క్రితం మరణించడం వల్ల మనోవేదన, భావోద్వేగానికి



గురయ్యారనీ అన్నారు.మండల కార్యదర్శిగా ఎన్నో ఉద్యమాలు చేశారని, మండల అభివృద్ధి కోసం ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించాలని, బయ్యారం ఉక్కు కర్మాగారం స్థాపించాలని పార్టీ పిలుపులలో భాగంగా మరియు ఉమ్మడి రాజకీయ పార్టీల కార్యాచరణలో పార్టీ శ్రేణులతో ముందుండి ఉద్యమం నడిపించారని , తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం పనిచేశారని బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి కోసం ఉద్యమం నడిపించారని, కార్మికులు, కర్షకుల హక్కుల కోసం పనిచేశారని అలాంటి మనిషి ఈరోజు లేకపోవడం వల్ల మండల,



జిల్లా పార్టీకి తీరని నష్టమని ఆ అమరజీవి బాటలో పార్టీని ముందుకు నడుపుతామని మండల పార్టీ నాయకులతో కలసి రంగన్న కు ఘన నివాళులర్పించి మృతదేహంపై పార్టీ కండువా కాపారు.అనంతరం అంతిమయాత్రలో జిల్లా కార్యదర్శి విజయసారథి రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శి, మండల కమిటీ సభ్యులు రంగన్న పాడే పట్టి కడు వీడ్కోలు పలికారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని ప్రకటించి పార్టీ అండదండలు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి, నంబురి మధు ఆ పార్టీ నాయకులు మండ రాజన్న, తిరుపతిరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టబోయిన శ్రీనివాస్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, చిన్న చంద్రన్న, సారయ్య, జంపాల వెంకన్న, చింతకుంట్ల వెంకన్న, నాదెండ్ల పద్మ, పెరుగు కుమార్, మామిండ్ల సాంబలక్ష్మి, నెల్లూరి నాగేశ్వరరావు, కర్ణం రాజన్న, బందల కళింగ రెడ్డి, సూర్యం, రమేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన ఆదివాసీ రైతులు

### లింగాల గ్రామంలో అటవీ శాఖ జోక్య పెరిగిందని ఫిర్యాదు

**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని లింగాల గ్రామానికి చెందిన ఆదివాసీ రైతులు సాగుచేస్తున్న దసిలి పంటపై అటవీ అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తు బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి కార్యలయంకు పెద్ద ఎత్తున వచ్చి ఫిర్యాదు చేశారు. చాలా రోజులుగా పంటలు వేసుకుంటున్నమని ఆ భూమిలపై ఇప్పుడు అకస్మాత్తుగా ఇబ్బందులు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నామని అన్నారు. స్థానిక ఆదివాసీ రైతుల జీవనోపాధిని పరిరక్షించాల్సిందిగా ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి రైతులతోపాటు కన్నెపల్లి మండల మాజీ ఎంపీపీ నర్సింహారావు, లింగాల కాంగ్రెస్ నాయకుడు అజ్జు భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ అవకాశం ఇస్తే జడ్పిటిసిని!

## - బిజెపి వర్గీయులు ఆశీర్వదించండి



**పరకాల, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణానికి చెందిన తనకు బిజెపి అవకాశం ఇస్తే జెడ్పిటిసిగా బరిలో దిగడానికి సంసిద్ధంగా ఉన్నానని సూర్యదేవర సదానందం అభిలాషించారు. అందుకు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు అధినేతలు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. పరకాల మండలం ఆర్యవైశ్య యువజన సంఘం. యువజన అధ్యక్షుడిగా కొనసాగారు. అదే సమయంలో బిజెపిలో ఉన్నారు. శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నిర్మాణంలో తన వంతు బాధ్యతను నెరవేర్చారు. 12 సంవత్సరాల నుండి ఆర్యవైశ్య పరకాల మండల అధ్యక్షుడుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. అలాగే బిజెపి పట్టణ వైస్ ప్రెసిడెంట్ గా, ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆరు సంవత్సరాలు, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎనిమిది సంవత్సరాలు కొనసాగించానాని వారు తెలిపారు. అలాంటి తన సేవలను గుర్తించి బిజెపి అధిష్టానం అవకాశం కల్పిస్తే జడ్పిటిసి అభ్యర్థిగా సంసిద్ధడను అని అంటున్నారు.

# వరంగల్ తూర్పులో బీజేపీకి గట్టి దెబ్బ...



**వరంగల్, సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తూర్పు నియోజకవర్గంలో బీజేపీకి ఈ రోజు భారీ షాక్ తగిలింది. 24వ డివిజన్‌కు చెందిన బజరంగ్ దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, గోరక్ష ప్రముఖ్ సంగినేని రాజేష్ మరియు 25వ డివిజన్‌కు చెందిన బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షుడు గొండ లక్ష్మణ్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ "బీజేపీ గత 12 సంవత్సరాల పాలనలో దేశ ప్రజలను మోసం చేసింది. స్విస్ బ్యాంక్‌లలోని నల్లధనం తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో 10 లక్షలు వేస్తామని చెప్పి గద్దెనెక్కిన నాయకులు ఈ రోజు దేశంలోని సామాన్యుల నడ్డి విరుస్తున్నారు. వరంగల్ తూర్పులో బీజేపీకి చెందిన కీలక నేతలే ఇప్పుడు బీజేపీ వైఫల్యాలను గుర్తించి, మా ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం అయిన కె.సి.ఆర్ నేతృత్వానికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఇది రాబోయే రోజుల్లో బీజేపీకి పూర్ణ విరామం ప్రారంభం అవుతుందని చెప్పకనే చెబుతోంది. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ నాయకులు సీతారాం, సోను, మాజీ డైరెక్టర్ మోడం ప్రవీణ్, యువజన నాయకులు రాజ్ పటేల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు

### బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు



**హైదరాబాద్ సెప్టెంబర్ 28: (పిసిడబ్ల్యూ న్యూస్):** బ్రిటీష్ వలసవాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, చిరునవ్వుతో ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ నిజమైన గొప్ప దేశభక్తుడని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమించి దేశ వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. దేశం కోసం అసమాన త్యాగాలు చేసిన భగత్ సింగ్ ఆశయాలను విద్యార్థులు, యువత స్ఫూర్తిగా తీసుకొని దేశాన్ని సామ్రాజ్యావాదులు, కార్పొరేట్ సంస్థల నుండి రక్షించాలని కోరారు. భారత దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్నను భగత్ సింగ్ కు ప్రదానం చేయడం ద్వారా భగత్ సింగ్ దేశానికి చేసిన అమూల్యమైన సహకారాన్ని గుర్తించాలని లక్ష్మణ్ రావు భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.సుదర్శన్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు గౌట్ గణేష్, దత్తు పటేల్, దత్తాత్రేయ, మన్ను సింగ్, నన్ను సింగ్, దత్తా దాపురంగ్, గురు దయాల్ సింగ్, మహేష్ గౌడ్, అనిల్ కుమార్, విజయ్ గోవింద్ సింగ్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గంలోని బిహెచ్ఎల్‌లో ఓనం ఉత్సవాలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని బిహెచ్ఎల్ అయ్యప్ప దేవాలయం ఆవరణలో,కేరళ సంబంధిత నాయర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఓనం మహోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. నాయర్ అసోసియేషన్ ప్రతినిధులు పృథ్వీరాజ్ ని శాలువా, మోమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓనం పండుగ కేవలం కేరళ ప్రజలకు మాత్రమే కాకుండా, మన దేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి ప్రతీక అని, పండుగలు ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సహకార భావాలను పెంచుతాయని, మనం ఎక్కడి నుంచో వచ్చినా, ఏ భాష మాట్లాడినా, పండుగలే మనందరినీ కలుపుతాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సంప్రదాయ నృత్యాలు, ఓనసద్య (విందు భోజనం) తో వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు, వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ సభ్యులు మిర్యాల రాఘవరావు గారు,నాయర్ అసోసియేషన్ సభ్యులు,కేరళ రాష్ట్ర కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది...

- ప్రతి ఇంటికి మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి.
- కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉంది.
- కొంతమంది అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు.
- బిఆర్ఎస్ నియంతృత్వానికి మతతత్వ బిజేపికి వ్యతిరేకంగా పోరాటం చేసిన పటిష్టమైన క్యాడర్ కాంగ్రెస్ పార్టీకి ఉంది
- నగరంలోని అన్ని డివిజన్లలో పటిష్టమైన నాయకత్వం ఉంది.
- ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని సార్లు అరెస్టు చేసినా మా పోరాటం ఆపలేదు.
-మొన్నటికి మొన్న పిసిసి అధ్యక్షుడి ఫ్లెక్సీ,దిష్టి బొమ్మ దహనం చేస్తే అర్థగంటలో సమాధానం చెప్పినం
- ఆనాడు పోరాటం చేసిన పనులను సుడా నిధులతో అభివృద్ధి చేస్తున్నాం
- సుడా పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నాం.నగరంలో మిగిలిపోయిన జంక్షన్లను సుందరీకరిస్తాం
- మంత్రుల,ఎమ్మెల్యేల సహకారంతో గత ప్రభుత్వంలోని పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తాం
- బతుకమ్మ చీరల కోసం బిఆర్ఎస్ ధర్నా చేయడం సిగ్గుచేటు.
- ఒక్కో ఇంటికి ప్రతినెలా సన్నబియ్యం,ఉచిత విద్యుత్,ఉచిత బస్సు సౌకర్యం,గ్యాస్ సబ్సిడీ ద్వారా మేలు జరుగుతుంది.
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ స్కాంలే బతుకమ్మ చీరలు కూడా వదిలి పెట్టలేదు.
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.



**కరీంనగర్,సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తీరుతుందని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా లాభం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసకాకుండా ప్రజల నెత్తిపై మోయలేనంత అప్పుల భారం మోపిందని విమర్శించారు.2014 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో ఆటు పోట్లు ఎదురుకొన్నామని ఆనాటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అరెస్టులు నిర్బంధాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కరీంనగర్ లో పార్టీ బలోపేతం కోసం కృషి చేశామనీ 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నో ప్రలోభాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేశారని ఆర్టిసి సమ్మెలో కార్మికులకు మద్దతుగా పోరాటం చేశానని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఒకవైపు నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీకి మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూనే పార్టీని బలోపేతం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు.ఆనాడు మేము ధర్నా చేసి ఆనాటి ప్రభుత్వం తీసుకపోయినా పరిష్కారం కాని సమస్యలను ఇప్పుడు మేము పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ గా కరీంనగర్ నియోజకవర్గంతో పాటు సుడా పరిధిలో ఉన్న అన్ని నియోజక వర్గాలకు నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇప్పటికే పది హేను కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టిన పెండింగు పనులన్నీ మరియు పలు కూడళ్ల సుందరీ కరణ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎండి తాజ్ ఓద్దిన్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,దండి రవీందర్,అనిల్ కుమార్,కుర్ర పోచయ్య,పెద్దిగారి తిరుపతి,షభానా మహమ్మద్, ముల్కల కవిత,ఊరడి లత,అస్తపురం తిరుమల,తోట అంజన్న, లింగ మూర్తి, బషీర్,జ్యోతి రెడ్డి, రాజ్కుమార్,వెంకట్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆంజనేయులు,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం...






**కరీంనగర్, సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన మరియు దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం , పర్యావరణ పరిరక్షణ, మరియు పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన శ్రీ ఎరుకల రమేష్, పురప్రముఖులు, మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

## ఆస్ట్రియా దేశంలో బతుకమ్మ సంబరాలు...



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆస్ట్రియా దేశ రాజధాని వియన్నా నగరంలో తెలుగు సంగం ఆస్ట్రియా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ వేషధారణలో, తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పూల సోయగం, సాంప్రదాయ గీతాల మాధుర్యం, ఆటల సందడితో వేదికను తెలంగాణ ఊరితనంతో నింపేశారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పండుగ మరింత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ విదేశాల్లోనూ భారతీయులు తమ మూలాలను మరువకుండా పండుగలు ఘనంగా జరుపుకోవడం నిజంగా అభినందనీయమని, ఇది తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజుల పండుగను కూడా ప్రత్యేకంగా జరిపారు. పూల వాసన, పాటల మాధుర్యం, భక్తి, ఉత్సాహం అన్ని కలసి ఆస్ట్రియాలో బతుకమ్మ సంబరాలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. బతుకమ్మ పూల పండుగ కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాక, మన సంస్కృతిని, మన మూలాలను ఎక్కడ ఉన్నా మనతోనే ఉంటాయని గుర్తు చేసే ఆధ్యాత్మిక చిహ్నమని ప్రవాస భారతీయులు సంతోషం వ్యక్తం చేశారు.

## జమ్మికుంట ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం...



**జమ్మికుంట,సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సోమనగేష్ అనే ఉపాధ్యాయులు ఈ మధ్యకాలములో అనారోగ్యముతో మృతి చెందగా జమ్మికుంట మండలములోని ఉపాధ్యాయులందరి సహకారముతో 90వేల ఆర్థిక సహాయాన్ని ఈ రోజు వారి స్వగృహమైన కమలాపూరలో అందించడం జరిగింది.నగేష్ లేనిలోటు వారి కుటుంబానికి తీరని లోటని ఉపాధ్యాయులు తీవ్ర సంతాపాన్నితెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు అవాల నరహరి, మద్రి అవినాష్, డబ్బెట రవీందర్, కోడిగూటి తిరుపతి, జీ.బలరాం, కొండపాక తిరుపతి, ఆకుల వేణుగోపాల్,దేవోజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నగేష్ కుటుంబానికి మానవతా దృక్పథముతో ఆర్థిక సహకారన్ని అందించిన జమ్మికుంట మండల ఉపాధ్యాయ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలని నగేష్ కుటుంబ సభ్యులు తెలియజేశారు.TTU కరీంనగర్ జిల్లాశాఖపక్షాన 10వేల రూపాయల నగదు సహకారన్ని దేవోజు నాగరాజు ఆధ్వర్యములో అందించడం జరిగింది.

## భగత్ సింగ్‌కు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**కరీంనగర్,సెప్టెంబర్28(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కరీంనగర్లోని భగత్ నగర్ చౌరస్తా వద్ద గల భగత్ సింగ్ చేపట్టిన ఈ వేడుకలకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడన్నారు. శౌర్యానికి, పరాక్రమానికి అద్వితీయ ప్రతీకగా భగత్ సింగ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ప్రజల్లో రగిలించి , స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని రగిలించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని కొనియాడారు. తన 23ఏళ్ల వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఉరి తీయబడినప్పటికీ తన ఆశయాలను, సిద్ధాంతాలను చంపలేరని చాటి చెప్పిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని తెలిపారు. భగత్ సింగ్ దేశభక్తి కి, త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ఆయన స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మేయర్ సునీల్ రావు, నాయకులు నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, గుంజేటి శివ, గాయత్రీ దేవి, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు

## మంజూరు పత్రాల జారీ...





**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ఎలబోతారం గ్రామంలోనీ గ్రామపంచాయతీలో ఈ రోజున ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు మాసం సుధాకర్, చల్ల మల్లారెడ్డి, అనిల్, గౌతమ్, రాజు, తదితరులు

## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్

**గణపురం, సెప్టెంబర్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):** బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి వెలుగు నింపే సాంప్రదాయ పండుగలలో బతుకమ్మ పండుగది ప్రత్యేకస్థానమని ఆయన పేర్కొన్నారు. ఆడపడుచుల ఆటపాటలతో, పూల హరిత సోయగంలో ఈ వేడుకలు ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు.

## కీర్తి రత్న పురస్కారం అందుకున్న పంచాయతీ కార్యదర్శి పరమేష్

**పెద్దవంగర సెప్టెంబర్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):** మండలంలోని వడ్డెకొతపెల్లి గ్రామంలొ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న పరమేష్‌కి హైదరాబాద్ లోని రవీంద్ర భారతి నందు “భవాని సాహిత్య వేదిక కరీంనగర్ వారు ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం సాహిత్యానికి చేస్తున్న కృషి నీ ప్రశంసిస్తూ వారి సేవలకి గుర్తుగా “ కీర్తి రత్న “పురస్కారం ప్రధానం చేయటం జరిగింది ఈ పురస్కారాన్ని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తిత్వం తెలియచేసినారు

## బాధితులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**పెద్దవంగర సెప్టెంబర్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనపురం లక్ష్మినారాయణ నేడు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య. పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ .సీనియర్ నాయకులు శ్రీరామ్ సుదీర్ పాల్గొన్నారు

## 29 అడుగుల్లో గణపసముద్రం

**గణపురం, సెప్టెంబర్ 28(పిసి డబ్ల్యూ న్యూస్):**
మండల కేంద్రంలోని కాకతీయ చారిత్రక గణపసముద్రం సరస్సు నీటిమట్టం ఆదివారం 29 అడుగులకు చేరుకుంది. గత 4 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పై గ్రామాల నుంచి వరద నీరు నిండుగా వస్తోంది. సరస్సు మత్తడి ఎత్తు 30 అడుగులు ఉండగా, మరో ఒక్క అడుగు నీరు చేరితే గణపసముద్రం మత్తడి పోసే అవకాశం ఉంది.

## మృతుని కుటుంబానికి బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్వరసన్ బీర్ల అనిత ఐలయ్య

**యాదాద్రి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో పంగ యాదగిరి ఇటీవలే మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో వారి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందనపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# సమస్య పరిష్కారనికి కృషి చేస్తాం

● కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా డా, కొనగాల మహేష్ ● రాష్ట్రస్థాయి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ టూరిజం ప్లాజాలో సమావేశం ● గౌరవ అధ్యక్షులుగా హాజరైన.. డాక్టర్ కొనగాల మహేష్ టీపీసీసీ స్పోక్ పర్సన్ ● నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ● కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర ఈ పంచాయతీ ఆపరేటర్స్ అసోసియేషన్



**హైదరాబాద్ సెప్టెంబర్ 28, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ అత్యవసర సమావేశం హైదరాబాదులోని బేగంపేటలో టూరిజం ప్లాజాలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కొనగాల మహేష్ హాజరయ్యారు.ఈ సమావేశంలో వారిని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఆపరేటర్లు గత పది సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వివరించారు. గత 11 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లకు కనీస గుర్తింపు లేదని, ప్రభుత్వ నుండి ప్రత్యేక జీవో తో పాటు , ప్రతి మాసము నిర్ణీత సమయంలో వేతనాలు చెల్లించి ఆపరేటర్లకు అండగా ఉండాలని తెలిపారు .. స్పందించిన వారు ఆపరేటర్ల సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల పురోగతిపై కృషి చేస్తామని అన్నారు. ఆపరేటర్లు ఓపికతో ఉండాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ /ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై సానుకూలంగా ఉందని అన్నారు.. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, కంప్యూటర్ ఆపరేటర్లకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ వారిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ బిక్షం, ఉపాధ్యక్షులు ప్రణీత్, వివిధ జిల్లా అధ్యక్షులు.. మన్యంకొండ, వెంకన్న, సాయి, బాడీ సభ్యులు సందీప్, అంజి, అనిల్, తుల్జారాం లతోపాటు వివిధ జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఫేమస్ చికెన్ సెంటర్ ప్రారంభించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**యాదాద్రి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి ఆలేరు పట్టణ కేంద్రంలో ఫేమస్ చికెన్ సెంటర్ ను ప్రారంభించిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో శ్రీమహా చండీ దేవి అలంకరణలో దర్శనం





**యాదాద్రి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ దుర్గా యూత్ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు ఏడవ రోజున శ్రీ మహా చండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనము ఇచ్చారు. సిద్ధాంతి పాండురంగ శాస్త్రి పర్యవేక్షణలో గుమ్మడి శ్రీ కనకదుర్గ-ప్రసాద్ రావు,బొంకూరి భాగ్యమ్మ -భాగ్యలక్ష్మి -మల్లన్న దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి రమేష్,సుధాకర్,బాలరాజు,బైరి వెంకన్న,నలవాల నరసింహులు, వెంకటేశం,పార్వతి లింగమూర్తి, శేఖర్,రాజు,ప్రశాంత్ రెడ్డి,మహేష్ గౌడ్,రాజయ్య గౌడ్,జగన్, పాండు,భాస్కర్,రవి,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కుర్రారం చెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం కుర్రారం గ్రామ చెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.గత కొన్ని ఏళ్లుగా చెరువు యొక్క మత్తడి కూలిపోవటంతో చెరువులు నిండి నీరు నిల్వలేక ఇబ్బంది జరిగింది. ఈ నేపథ్యంలో బీర్ల అయిలయ్య సహకారంతో చెరువు అలుగు వద్ద మట్టితో కట్టను వేయంచారు. దీంతో నీరు బయటకు వెళ్లకుండా చెరువు నిండు కుండాలగా మారి కళకళ లాడుతుంది.ఈ సందర్భంగా గ్రామస్థులు,రైతులతో కలిసి బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు చేశారు.



## పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

● ఇంటింటికి నల్ల కలెక్షన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

● మూడు కోట్ల 23 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ శంకుస్థాపన





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట మైత్రి విల్లాస్ కాలనీలో ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీటి నల్ల కనెక్షన్లను ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం,మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్,మాజీ సర్పంచ్ కృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ,వెంకట్ రెడ్డి,దశరథ్ రెడ్డి,రాజు,శ్రీకాంత్,కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. **అమీన్పూర్‌లో మూడు కోట్ల 23 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.** అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము, టైలర్స్ కాలనీ,వందనాపురి కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీ,మల్లికార్జున హిల్స్ కాలనీలలో మూడు కోట్ల 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు,యు జి డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల బతుకమ్మ ఘాట్‌ల ముస్తాబు

### పటాన్చెరు డివిజన్ పరిధిలో చెరువుల వద్ద బతుకమ్మ ఘాట్ లను సందర్శించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండగ అయిన బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా నేడు సద్దుల బతుకమ్మ సంబరాలు జరగనున్న సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గల బతుకమ్మ ఘాట్ లను సందర్శించారు.ఈ సందర్భంగా జేపీ కాలనీలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి ఆలయ పక్కన గల బతుకమ్మ ఘాట్ ను సందర్శించారు.బండ్లగూడ కాలనీలోని దోషం చెరువు బతుకమ్మ ఘాట్,ఆల్విన్ కాలనీలోని చెరువులో గల బతుకమ్మ ఘాట్,శాంతి నగర్ కాలనీ చెరువు బతుకమ్మ ఘాట్ లను సందర్శించిన కార్పొరేటర్ సోమవారం జరిగే సద్దుల బతుకమ్మ ఉత్సవంలో వేల సంఖ్యలో ఆడపడుచులు బతుకమ్మలను నిమజ్జనం చేయడానికి బతుకమ్మ ఘాట్ వద్దకు వస్తారు కాబట్టి ఆడబిడ్డలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకుంతున్నామని అన్నారు. బతుకమ్మ ఘాట్ ల వద్ద పారిశుధ్య పనులు నిర్వహించాలని జిహెచ్ఎంసి కార్మికులను కార్పొరేటర్ ఆదేశించడం జరిగింది.అన్ని బతుకమ్మ ఘాట్ ల వద్ద తప్పక లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## కాంగ్రెస్ పార్టీలో ప్రోటోకాల్ రగడ, సీనియర్ కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే పట్టించుకోవట్లేదని సమావేశం

అనామకులు, పైరవీకారులు, భూదందలు చేసే వారు ఎమ్మెల్యే చుట్టూ చేరారు

ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల డిమాండ్





**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తల సమావేశం మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి తీరుపై అసంతృప్తిగా ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డం వినోద్ గారి తండ్రి కాక వెంకటస్వామి తో కలిసి పనిచేసిన సందర్భాలను గుర్తు చేశారు. కాకా వెంకటస్వామి కుటుంబం పై ఎనలేని ప్రేమ ఉందని వ్యక్తం చేశారు. చాలా మంది కార్యకర్తలను, నాయకులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ పట్టించుకోవడం లేదాని బిఆర్ఎస్ పార్టీ నుండి వలస వచ్చిన కొంతమంది నాయకులను ఎమ్మెల్యే దగ్గర తీసుకుంటున్నారని, ఎమ్మెల్యే కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా సీనియర్లను పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడ్డ ముఖ్య కార్యకర్తలను దూరం పెడుతున్నారని ఎమ్మెల్యే గెలవటానికి ఎంతగానో కృషిచేసిన నాయకులను పట్టించుకోవడం లేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్యే ఓటమికి ప్రయత్నించిన నేతలు, ఎమ్మెల్యే గెలిచిన తర్వాత టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ వచ్చిన నేతలను పార్టీలో క్రియాశీలకంగా పదవులు ఇవ్వడంతో పాటు ప్రోటోకాల్లో వారిని ముందు పెట్టడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. నేడు కాంగ్రెస్ పార్టీ అసలు సంబంధంలేని అనామకులను పిఏ లు గా నియమించారని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని పైరవీకారులు, భూదంద నిర్వహించే నాయకులు, వంద పడక హాస్పిటల్ లో, సోలార్ ప్లాంట్ లో అవినీతితో ఉద్యోగాలు అమ్ముకున్న నేతలేవరు మాలో లేరని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే కార్యక్రమాలకి విచ్చేటప్పుడు ఆ బస్తీలోని సీనియర్ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు సమాచారం అందట్లేదని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జయరాం, అఫ్జల్ పాల్గొన్నారు.

## పుట్టుపంచల మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతథిగా పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా బంజారా సంగం అధ్యక్షులు రాములు నాయక్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో శ్రీనగర్ కాలనీకి చెందిన రాజు కుమారులు సత్య, వరుణ్, కూతురు ప్రణతి పుట్టుపంచలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజారా ప్రెసిడెంట్ రాములు నాయక్ పాల్గొనగా ప్రిథ్వీరాజ్ రాములు నాయక్‌తో కలిసి భోజనం చేయడం జరిగింది.మాదిరి ప్రిథ్వీరాజ్ చిన్నారులను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ వేడుకలు కుటుం బ బంధాలను మరింత గాఢం చేస్తాయి. పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని కోరుకుం టున్నాను అన్నారు. ఈ వేడుకలో స్థానిక నాయకులు, యువత, ప్రజలు పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.



## బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కరుణాకర్ రెడ్డి



**గణపురం,సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మహిళల ఆరాధన పర్వదినమైన బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో మండల ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మను ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఆయన మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ మహిళల ఆనందోత్సాహాలకు నిండువైంది అని, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంప్రదాయ పండుగలలో బతుకమ్మ ప్రత్యేకమైందని గుర్తు చేశారు. సామాజిక సౌహార్దం, సహకారం, సాంస్కృతిక విలువలు వెలిశే ఈ పండుగను ప్రతి ఇంటిలో ఉత్సాహంగా జరుపుకోవా లన్నారు. మహిళలు పూలతో సర్వరులు అలంకరించి పరమేశ్వరిని అర్చిస్తూ పాడే సాంగ్స్ తెలంగాణ మట్టి అసలైన గొప్పతనాన్ని ఎలుగెత్తి చూపుతున్నాయన్నారు.ప్రతి ఒక్కరు బతుకమ్మను ఆనందంగా జరుపుకొని కుటుంబంలో, సమా జంలో సౌఖ్యం నెలకొల్పాలని కరుణాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

## టీ.వై.జే.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్రావు జన్మదిన సందర్భంగా ఏరియా హాస్పిటల్‌లో పండ్లు పంపిణి


**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్**






**మిర్యాలగూడ/సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జర్నలిస్టుల హక్కుల కోసం ఎల్లపుడు పోరాడుతూ, సమాజంలో బలహీన వర్గాల వారికి న్యాయం చేయడంలో, ఎల్లప్పుడూ ముందుంటూ, ఆదర్శప్రాయుడి గా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ తనుగుల జితేందర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా, టీ.వై.జే.ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బంధనకంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుట్టల మధు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం ఏరియా హాస్పటల్, అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. టీ.వై.జే.ఎఫ్ మెంబర్లు ఆరిఫ్, సతీష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అభిషేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్ సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్)** :నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించినటువంటి వెంకటేశ్వర కాలనీ శివపుత్ర యువసేన ఆహ్వానం మేరకు లి దేవి శరణ నవరాత్రులు సందర్భంగా లి దుర్గామాత చండీయాగం దుర్గామాత అభిషేక పూజలి కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత దర్శించుకుని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలిగి ఉండాలని కోరుకున్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో గుణగంటి వెంకన్న గౌడ, అబ్బగోని రమేష్, గుణగంటి వెంకన్న గౌడ్, బాలు గౌడ్, మల్లికార్జున్, వెంకన్న, రాకేష్, ప్రశాంత్, రాజేష్, ఆకుల రుక్కయ్య, కోట జనార్ధన్, నాగరాజు, మురళి, గోపీ, శ్రవణ్, అశోక్, కొట్ట మల్లయ్య, శేఖర్, ముత్తయ్య, బాలు, రాజు, పాల్గొన్నారు.



# జాషువా స్ఫూర్తితో మనువాదంపై పోరాడాలి

**కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్**

**కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గుర్రం జాషువా 130వ జయంతి**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జాషువా స్ఫూర్తితో మనువాదంపై పోరాడాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు అన్నారు. కెవిపిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్లో గుర్రం జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి ఆయన 130వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ... వేల సంవత్సరాల తరబడి ప్రపంచంలో ఎక్కడా లేని కుల వివక్ష మన దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు కొనసాగడం హేయనీయమన్నారు. గుర్రం జాషువా స్ఫూర్తితో మనువాదంపై పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, బోట్ల సాగర్, డివైఎఫ్ఐ నాయకులు బషీర్, రమేష్, మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, కెవిపిఎస్ నాయకులు ఎస్.కె సైదులు, పగిడిపల్లి వెంకట్రావు, లత, శాంతయ్య, రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్... వీక్షించిన ఖమ్మం టూ టౌన్ బిజెపి నేతలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ "మాన్ కి బాత్" 126వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ఖమ్మం టూ టౌన్ పూర్వ అధ్యక్షులు తాజ్ నూత్ భద్రం నివాసగృహంలో ఆదివారం బిజెపి శ్రేణులు వీక్షించారు. ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు సూచనల మేరకు ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పెద్దలు గెంటేల విద్యాసాగర్ పాల్గొని కార్యక్రమం గురించి వివరించారు. తదుపరి ఖమ్మం టూ టౌన్ బిజెపి రాజకీయ స్థితిగతుల గురించి, ఏ డివిజన్లో ఎవరు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మధు, శ్రీజర్ల వెంకట్, రజిత, సుజిత, రమ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ మండల పరిధిలో నిరంతర విద్యుత్

**ఖమ్మం సర్కిల్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసచారి**

**నిరంతర విద్యుత్ సరఫరాకు రూ.70 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, బోనకల్ మండల పరిధిలో ఇకనుండి అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయడం జరుగుతోందని ఖమ్మం సర్కిల్ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసచారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి మాట్లాడుతూ.... ప్రస్తుతం మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్ కి ప్రత్యామ్నాయంగా ఇన్ అండ్ అవుట్ గోయింగ్ లైన్స్ పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33 కెవి లైన్స్ పాలడుగు క్రాస్ రోడ్డు నుండి బోనకల్ సబ్ స్టేషన్ వరకు సుమారు 6.5 కిలోమీటర్స్ దూరానికి నూతన విద్యుత్తు లైన్స్ ఏర్పాటు చేశారన్నారు. అంతేకాకుండా బోనకల్ సబ్ స్టేషన్ లో నూతన బ్రేకర్స్ ను ఏర్పాటుచేసి, ఆ విద్యుత్తు లైన్స్ ను చార్జింగ్ చేయడం జరిగిందన్నారు. దీనితో మధిర 132 కేవీ సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు సరఫరా అయ్యే విద్యుత్ లైన్స్ లో ఏమైనా అంతరాయాలు ఏర్పడినప్పుడు తక్షణం ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా బోనకల్ సబ్ స్టేషన్ 33 కెవి లైన్స్ నుండి జానకిపురం, మోటమర్రి, సిరిపురం సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా సుమారు 70 లక్షల రూపాయల వ్యయంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. నేటి నుండి విద్యుత్ సమస్యలు లేకుండా బోనకల్ మండల ప్రజలు సంతోషంగా తమ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి. కిరణ్ కుమార్, బోనకల్ ఏఈ, వైరా రూరల్ ఏఈ, బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రుల సందర్బంగా దుర్గాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్)** :మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాలను శనివారం సందర్శించి బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని మనసారా కోరుకుంటున్నాను. నియోజకవర్గ ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ , టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య, ఓబీసీ రాష్ట్ర నాయకులు బండి ప్రభాకర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు కారుకూరి రామచందర్, కంకటి శ్రీనివాస్ , మునిమంద రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విప్లవ ఉద్యమాలకు దిక్సూచి భగత్ సింగ్

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ**

**నేటి విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో విద్య కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ పాలకలను గడగడలాడించి భారత యువతకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవవీరుడు సర్దార్ భగత్ సింగ్ అని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ



సభ్యులు ఇటికాల రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని డాక్టర్ మెడికల్ అకాడమీలో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ... స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగంగా ఆంగ్లేయులపై ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. పన్నెండేళ్ళకే భారతజాతి విముక్తికోసం ఉద్యమ ప్రయాణాన్ని అవపోసనపట్టి 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామంలోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లను ముద్దాడిన వేగుచుక్క భగత్ సింగ్ అని అన్నారు. ధైర్యానికి దేశభక్తికి ప్రతీకగా, వీరత్వానికి మారుపేరుగా, నవతరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని ఆయన పేర్కొన్నారు. జూలియన్ వాలాబాగ్ దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలా సాగించాడు. సహాయక నిరాకరణ ఉద్యమంలో పాల్గొని 1926లో 'నవజీవన్ భారత్ సభ' అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటుచేసి యువతను ప్రోత్సహించాడు. 'హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ' అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడన్నారు. నేటి విద్యార్థులు, యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాటి వారి చరిత్ర, త్యాగాలను బిజెపి ప్రభుత్వం వక్రీకరించుతున్నద్దన్నారు. విద్యను సైతం కాషాయీకరణ చేస్తూ అమరుల త్యాగాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. మత చాందసవాద విధానాలు, సామ్రాజ్యవాద దోపిడి పాలసీపై తిరుగుబాటు చేసేందుకు మహనీయుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత, విద్యార్థులు సమాజ మార్పు కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శివ, జిల్లా నాయకులు గోపి, పవన్, నరేందర్, స్వాతి, ప్రవళిక, శిల్ప, శిరీష, భవాని, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి





**కురవి సెప్టెంబర్ 28 (పి.సి.డబ్ల్యూ న్యూస్):**చట్టబద్ధం లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మహబూబాబాద్ జిల్లా ఆదివాసీ నాయకపోడు సేవ సంఘం ప్రధాన కార్యదర్శి దబ్బా శీను డిమాండ్ చేశారు.డోర్నకల్ మండలం బూరుగుపాడు, గ్రామం నుండి భద్రాచలం లో జరుగుతూన్న లంబాడీల వ్యతిరేక భారీ బహిరంగ సభకు బయలుదేరారు.ఈ సందర్భంగా ఆదివాసీ నాయక పోడు నాయకులు సాయి మాట్లాడుతూ.లంబాడీలు ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలస వచ్చి దొడ్డి దారిలో ఎస్టీ జాబితాలో చేరి 40 ఏళ్లగా ఆదివాసుల రిజర్వేషన్లు, లంబాడీలు పొందుతూ ఉద్యోగ ఉపాధి వైద్య విద్యలో ఆదివాసుల అవకాశాలను కొల్లగొడుతున్నారని సాయి మండిపడ్డారు.తరాలు మారుతున్న ఆదివాసిల జీవితాలు మారలేదన్నారు.భద్రాచలంలో జరిగే ఆదివాసీల భారీ బహిరంగ సభ ద్వారా ఆదివాసుల ఆవేదనను తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల అర్జున్, చిర్ర వీరభద్రం, చిర్ర శ్రీను, డబ్బా సాయికుమార్ ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “రాజ్యాంగ సభలో పేరుపై పోరాటం: ‘భారతం మాత్రమేనా? ఇండియా కూడా కావాలా?’”

**వాజేడు, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**“భారత దేశం” అనే పేరుకి మూలం :పురాణ మూలం: మహాభారతం, పూరాణాలు, వేదాలలో “భారత” అనే పదం ప్రస్తావన వస్తుంది. “భరతుడు” అనే చక్రవర్తి (దుశ్యంతుడు–శకుంతల కుమారుడు) పేరు మీదే ఈ భూమిని “భారత” అని పిలిచారని చెప్పబడింది. విష్ణు పురాణం (2.3.1): “ఉత్తరం యత్ సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణం వర్షం తత్ భారతం నామ భారతి యత్ర సంతతిః”అంటే: సముద్రం ఉత్తరాన హిమాలయాల వరకు ఉన్న భూభాగం “భారతం” అని, అక్కడ నివసించే ప్రజలు “భారతీయులు” అని పిలవబడతారు. ఆధ్యాత్మిక భావన : “భర” అంటే పోషణ, జ్ఞానం, ధర్మంబీ “త” అంటే స్థానం. అంటే “ధర్మాన్ని భరించే నేల”. ఈ భావన వేదకాలం నుంచే ఉంది. **“ఇండియా” అనే పేరుకి మూలం :**సింధు నది మూలం:సింధు నది (ఇండస్ రివర్ ) పక్కనే మొదటి నాగరికతలు (హరప్పా–మోహెంజొదారో) ఏర్పడ్డాయి. ఆ నది పేరు “సింధు”. పర్షియన్ భాషలో “స” అక్షరం “హ”గా మారుతుంది ? “సింధు” ? “హిందు”. గ్రీకులు (ప్రత్యేకంగా అలెగ్జాండర్ కాలం నాటి గ్రీకులు) “హిందు”ని “ఇండోస్” లేదా “ఇండస్”గా మార్చారు.ఆ తర్వాత రోమన్/లాటిన్ భాషల్లో అది “ఇండియా ” అయింది. **బ్రిటిష్ కాలం:** బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ మొదలు, మొత్తం ఉపఖండాన్ని ఇండియా అని అధికారికంగా పిలిచారు. తరువాతే “ఇండియన్ ఎంపైర్ ” (1858–1947) అనే రాజకీయ పదం వచ్చింది. రెండు పేర్లు రాజ్యాంగంలో :1949లో రాజ్యాంగ సభలో పెద్ద చర్చ జరిగింది – దేశం పేరు కేవలం “భారతం”గా పెట్టాలా, “ఇండియా”గా పెట్టాలా? కొందరు సభ్యులు (ఉదా: సీతారామయ్య, హిరణ్యకేశి) “ఇండియా ఇస్ ఎ కాలనీయల్ నేం, దాన్ని తీసేయాలి” అన్నారు.కానీ రాజ్యాంగంలో చివరగా ఇలా నిర్ణయించారు:“ఇండియా, దట్ ఇస్ భారత్, షాల్ బి ఎ యూనియన్ అఫ్ స్టేట్స్” (ఆర్టికల్ 1).అంటే ఇరుపేర్లూ అధికారికంగా గుర్తింపు పొందాయి. **పుస్తకాలలో ఎక్కువగా రాని నిజాలు :**“ఇండియా” అనే పదం వాడకం అసలు స్థానిక ప్రజలది కాదుబీ అది పూర్తిగా బాహ్యులు పెట్టిన పేరు. గ్రీకు, పర్షియన్, బ్రిటిష్ వాడకం వల్లే అది ప్రాచుర్యం పొందింది.“భారత” అనే పేరు మాత్రమే మన అంతర్గత సాంస్కృతిక మూలాలనుంచి వచ్చింది.కొంతమంది చరిత్రకారులు చెబుతున్న ఒక లోతైన విషయం:మౌర్యుల తర్వాతి కాలంలో కూడా “జంబుద్వీపం” అనే పదం ఎక్కువ వాడుకలో ఉండేది. “భారత” అనే పదం అప్పుడు ప్రధానంగా ధార్మిక–పౌరాణిక గ్రంథాల్లో మాత్రమే కనిపించేది.**మరో ముఖ్యమైన అంశం:** ముస్లింలు భారతాన్ని “హిందుస్తాన్” అని పిలిచారు. ఇక్కడ “హిందూ” అంటే మతపరమైనది కాకుండా, సింధు నది అవతల నివసించే వారు అనే అర్థంలోనే వాడారు.బ్రిటిష్ “ఇండియా ” అనే పదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాకే, మన స్వదేశీ నాయకులు (అధికారిక పత్రికలు, కాంగ్రెస్ తీర్మానాలు మొదలైనవి) దానిని విస్తృతంగా వాడటం మొదలెట్టారు. తాత్విక దృక్పథం :“భారతం” అనే పేరు మన ఆత్మను, మన చరిత్రను, మన సాంస్కృతిక మూలాలను ప్రతిబింబిస్తుంది.“ఇండియా” అనే పేరు బాహ్యులు మనకు ఇచ్చిన ముద్ర.అందుకే ఇప్పటికీ కొందరు “ఇండియా ” అనే పదాన్ని తొలగించి “భారత్ ”నే అంతర్జాతీయంగా ఉపయోగించాలి అని వాదిస్తున్నారు. **మొత్తం మీద:** భారతం = స్వదేశ మూలమైన పేరు, భరతుని వంశం ం ఆధ్యాత్మిక అర్థం ఇండియా = సింధు నది నుంచి పుట్టిన విదేశీయుల పేరు, బ్రిటిష్ కాలంలో బలంగా స్థిరపడింది రాజ్యాంగ సభలో పేరుపై చర్చ (1949) . ఆర్టికల్ 1 లో పేరు ఎలా పెట్టాలి? : డ్రాఫ్ట్ ఆర్టికల్ 1లో మొదట ఇలా రాసి ఉంది: “ఇండియా, దట్ ఇస్ భారత్, షాల్ బి ఎ యూనియన్ అఫ్ స్టేట్స్.”అయితే దీన్ని మార్చాలని పలువురు సభ్యులు సవరణలు పెట్టారు. కొందరు కేవలం “భారత్ ” మాత్రమే ఉండాలి అన్నారు, ఇంకొందరు “భారత్ వర్ష” లేదా “హిందూస్తాన్” అనే పదాలను కూడా కలపాలని వాదించారు. కేవలం “భారతం”నే ఉంచాలని వాదించినవారు హిరణ్యకేశి మధుసూదన్ మిశ్రా – :“ఇండియా అనే పేరు విదేశీయులు పెట్టినది. అదిత్వానికి గుర్తు. మన భూమి సనాతన కాలం నుంచీ ‘భారతం’గా పిలువబడింది. కాబట్టి రాజ్యాంగంలో మన స్వదేశీయ పేరు మాత్రమే ఉండాలి” అని అన్నారు. **కమలాపతి త్రిపాఠి – :**“మన పూర్వీకులు ఎన్నడూ ఇండియా అని పిలవలేదు. వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు అన్నీ ఈ నేలను ‘భారతం’గా పేర్కొన్నాయి. దాన్ని వదిలి బానిసల పేరు వాడటం సిగ్గు” అన్నారు. **“హిందుస్తాన్” కూడా వాడాలని కోరినవారు :** హుసేన్ ఇమామ్ – “ఉపఖండంలో ముస్లింలు ఈ భూభాగాన్ని ఎప్పటినుంచీ హిందుస్తాన్ అని పిలుస్తున్నారు. కాబట్టి రాజ్యాంగంలో కూడా ‘ఇండియా , దట్ ఇస్ భారత్ మరియు హిందూస్తాన్’ అని రాయాలి” అన్నారు.కొందరు ముస్లిం సభ్యులు కూడా ఇదే డిమాండ్ చేశారు. కానీ అందరూ అంగీకరించలేదు. **“ఇండియా ” పేరు ఎందుకు ఉంచాలని వాదించినవారు :** అలాదీ కృష్ణస్వామి అయ్యర్ –“ప్రపంచమంతా ఈ దేశాన్ని ‘ఇండియా’గా గుర్తిస్తోంది. ఈ పేరు తొలగిస్తే అంతర్జాతీయ స్థాయిలో గందరగోళం వస్తుంది. కాబట్టి భారత్ పేరు ఉన్నా సరే, ఇండియా అనే పేరు కూడా ఉండాలి” అన్నారు. **డాక్టర్ అంబేద్కర్ – :** “ఇండియా అనే పేరు మనకు బానిసల ద్వారా రాలేదు. అది సింధు నది నుంచి పుట్టింది. శతాబ్దాలుగా వాడుకలో ఉంది. కాబట్టి దానిని వదలడం చరిత్రను త్రోసేయడం అవుతుంది. అందుకే రాజ్యాంగంలో ఇరుపేర్లు ఉండాలి” అని స్పష్టం చేశారు. **చివరి తీర్మానం :** చివరగా రాజ్యాంగ సభలో సవరణలన్నింటిని తిరస్కరించారు. **అధికారికంగా ఇలా నిర్ణయించారు:** “ఇండియా, దట్ ఇస్ భారత్, షాల్ బి ఎ యూనియన్ అఫ్ స్టేట్స్.” అంటే: ఇండియా %–% అంతర్జాతీయ గుర్తింపు కోసం భారత్ – సాంస్కృతిక, ఆధ్యాత్మిక మూలాల కోసం రెండూ సమానంగా ఉంచారు. పుస్తకాల్లో రాని లోతైన అంశం : సభలో కొంతమంది సభ్యులు గట్టిగా “భారత్ వర్ష” అనే పదం ఉండాలని వాదించారు. అది వేదాల్లో, పురాణా ల్లో బలమైన ఆధారం కలిగిన పదం. కానీ “వర్ష” అనే పదం “సీజన్ /రీజియన్” అని అనర్థం వచ్చే అవకాశం ఉండటంతో తీసివేశారు.ముస్లిం సభ్యులు కోరిన “హిందుస్తాన్” పదాన్ని హిందూ సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎందుకంటే అది ఒక మతానికి కట్టుబడి ఉన్నట్టుగా కనిపిస్తుంది అన్న అభిప్రాయం వచ్చింది. **ముగింపు** రాజ్యాంగ సభలో పేరుపై జరిగిన చర్చలో: భారత్ = స్వీయ గౌరవం, పురాణ సంప్రదా యం ఇండియా = అంతర్జాతీయ గుర్తింపు, చరిత్రలో బలంగా స్థిరపడిన పేరు హిందుస్తాన్ = మతపరమైన చిహ్నం అవుతుం దని తిరస్కరిం చబడింది. అందుకే ఈ రోజు మన రాజ్యాంగం “ఇండియా , దట్ ఇస్ భారత్ ” అనే ద్వంద్వపేరుతో కొనసాగుతోంది.

**– వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు (పూసూరు) ఫోన్: 76720 82695**



# తొర్రూరులో బతుకమ్మ సంబరాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే స్థల పరిశీలన

### అక్టోబర్ 2న యటరాజరావు పార్కులో రావణ దహన కార్యక్రమం





**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో సద్దుల బతుకమ్మ పర్వదినం సందర్భంగా జరగనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను పాలకుర్తి ఎమ్మెల్యే స్వయంగా పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ వేడుకలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా జరుగేలా చూడాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, వేదిక ఏర్పాటు, శానిటేషన్ వంటి అంశాలను వారు ప్రత్యేకంగా పరిశీలించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అక్టోబర్ 2వ తేదీన తొర్రూరు పట్టణంలోని యతీరాజారవ్ పార్కులో నిర్వహించబోయే రావణ దహన కార్యక్రమం స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దసరా పండుగలో భాగంగా జరిగే రావణ దహన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా పోలీసు విభాగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అధికారులు, పోలీసు అధికారులు, నియోజకవర్గ నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలందరూ కుటుంబాలతో కలిసి ఈ రెండు పండుగల వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడపాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితుడికి అప్పజెప్తున్న చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మోటం రాజు తన వివో వై20 మొబైల్ని గత రెండు నెలల క్రితం పరకాల కి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ అట్టి మొబైల్ని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో పొందుపరిచి హైదరాబాదులో గుర్తించగా హైదరాబా దు నుంచి మొబైల్ ని తెప్పించి మూటం రాజుకి అందించడం జరిగింది, తను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని తిరిగి ఇప్పిచ్చిన ందుకు చిట్యాల ఎస్ఐ గారికి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు మోటం రాజ్.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల వేడుక ‘బతుకమ్మ’










### ఆర్టిఐ కమీషనర్ పివి శ్రీనివాసరావు

### 99 టివి ఆధ్వర్యంలో ఘనంగా

### ‘వెన్నముద్దల బతుకమ్మ’ సంబరాలు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాల వేడుక ‘బతుకమ్మ’ పండుగని ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం నగరంలో 51వ డివిజన్ లో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద 99 టీవీ ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ఇన్చార్జి, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, వారి బృందం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో రెండు రోజుల నుండి ఏర్పాటుచేసిన ‘వెన్నెలముద్ద బతుకమ్మ’ వేడుక ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా, కోలాట బృందంతో మహిళల నృత్యాలు, చిన్నారుల డ్యాన్సులు, యువతుల కేరింతలతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, 99 టీవీ బ్యూరో ఇంచార్జి చిర్రా రవి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ వేడుకలు 99 టివి ఆధ్వర్యంలో సంస్కృతి, సాంప్రదాయాలతో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. డివిజన్లోని మహిళలందరూ సంతోషంగా పాల్గొని బతుకమ్మలను తెచ్చిన ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేయటం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా 99 టీవీ రిపోర్టర్లు కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ షేక్ ఖాసిం, జిల్లా స్టాఫ్ కెమెరామెన్ లీగల సుధాకర్, మధిర నియోజకవర్గ రిపోర్టర్ కర్లపూడి వాసు, ఖమ్మం టౌన్ రిపోర్టర్ దూసరి కళ్యాణ్, ఖమ్మం క్రైమ్ రిపోర్టర్ కె. సంపత్ కుమార్ సహకారంతో ‘వెన్నెలముద్ద బతుకమ్మ’ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ దంపతులు పివి శ్రీనివాసరావు–సృజన, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, 51వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు శీలంశెట్టి రమా వీరభద్రం – వీరభద్రం, టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రైమ్ 9 బ్యూరో శెట్టి రజినీకాంత్, కళాకారులు పమ్మి రవి, పాగి వెంకన్న, యాంకర్, యాక్టర్ ఏపూరి హారిక, తెలంగాణ పీపుల్ జేఏసీ కన్వీనర్ దేవిరెడ్డి విజయ్–కోమలి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, జర్నలిస్ట్ నాయకులు, టీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టివిఎస్ చక్రవర్తి, కె.వి, కరీష అశోక్, కొరకొప్పుల రాంబాబు, సతీష్,సాయి కార్తీక్, చారి, సునీల్, రాజు పాల్గొన్నారు.

# తొర్రూర్ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఆధారంగా మహిళా దొంగను పట్టుకున్న కానిస్టేబుళ్లు

### బస్టాండ్ కానిస్టేబుల్ దర్గయ్య, స్టేషన్ కానిస్టేబుల్ షరత్‌లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రయాణికులు

### బాధితుల ఫిర్యాదు మేరకు మహిళా దొంగను పోలీస్ స్టేషన్ తరలింపు



**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్ 28(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ఆర్టిసి బస్టాండ్ లో రద్దీగా ఉన్న బస్సుల వద్ద గత కొన్ని నెలలుగా దొంగలు దొంగతనం చేస్తూనే ఉన్నారు. గతంలో ఎన్నో మార్లు దొంగలు దొంగతనం చేసి తప్పించుకొని తిరిగిన సీసీ కెమెరాల ఆధారంగా తోరూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐల ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్ దొంగలను పట్టుకొని బాధితుల సామాన్లను అనేకమార్లు వారికి అప్పగించారు. సద్దుల పండుగకి బస్టాండ్లలో రద్దీగా ఉండే బస్సుల వద్ద దొంగలు దొంగతనాలు చేస్తూనే ఉన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా కరీంనగర్ నుండి మహబూబాబాద్ కు వెళ్లేందుకు ఒక కుటుంబం తోరూర్ బస్టాండ్ కు చేరుకున్నారు. తొరూరు బస్టాండ్లో మహబూబాబాద్ బస్సు ఎక్కే సమయంలో వారి బ్యాగులో నుండి పరసు పోయినట్లుగా గమనించి అక్కడే ఉన్న కానిస్టేబుల్ దర్గయ్యకు సమాచారాన్ని అందించారని అన్నారు. బాధితులు మాత్రం వారి వివరాలు ఏమి తెలుపలేదు. వారు పోగొట్టుకున్న పర్సులో 5000 రూపాయలు పట్టా గొలుసులు ఉన్నాయని తెలిపారు. వెంటనే సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మహిళ దొంగతనం చేసినట్లు ఆధారాలు అందులో కనిపించడంతో వెంటనే మహిళను పట్టుకొని విచారించగా తాను చెన్నారావుపేటకు చెందిన మహిళని తెలపడం జరిగిందన్నారు. బాధితులు తొర్రూరు పోలీస్ స్టేషన్లో ఇచ్చినఫిర్యాదు మేరకు మహిళా దొంగను అదుపులోకి తీసుకున్నారు. దొంగిలించిన సొమ్మును బాధితులకు అప్పగించడంతో



వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

### పేదలకు జరిగే మేలును ప్రతిపక్షాలు అడ్డుకోవద్దు

### ప్రతిరోజు మధిర నియోజకవర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను

### బోనకల్లు మండలం నారాయణపురంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు









**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు, పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు. చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు. ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం వాళ్లలాగా లేదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, గ్రూప్ వన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి నియామకం చేపట్టామని తెలిపారు. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తాం అంటే నోరు వెళ్ళబెట్టారు. సంవత్సరాల కాలంలోనే సర్వే చేసి నిజమైన పేదలకు ఇల్లు నిర్మిస్తున్నాం. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22, 500 కోట్లు ఖర్చు చేస్తున్నవని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదు అనేది మా ప్రభుత్వ ఆలోచన అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే అభినందించాల్సింది పోయి సక్రమంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబం బాధ్యత మాదే అని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలకు జరిగే మేలును రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిందేనని కానీ జరిగే పనిని జరగడం లేదు అన్నట్లు ప్రచారం చేసి గందరగోళం సృష్టించవద్దు అన్నారు. 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి లేదంటే పాదయాత్ర చేస్తామని మధుర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారు. ప్రకటన చేసే ముందు వారికి కనీసం తెలియాలిగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంకలు గుద్దుకుంటే కాదు నిధులు కేటాయించాలి టెండర్లు పిలవాలి స్టాఫ్ ను రిక్రూట్మెంట్ చేయాలి అప్పుడే రోగులకు మేలు జరుగుతుంది పనులు పూర్తి చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సరే ఇది కాదు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతిరోజు రాష్ట్రంలో నేను ఎన్ని పనులు చేస్తానో మధుర నియోజకవర్గం లో దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పనుల పూర్తికి అదే రీతిలో కష్టపడతానని అన్నారు. మధుర నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి సమీక్షించి ఆ తర్వాతే నిద్రపోతాను. మధుర నియోజకవర్గంలో చేపట్టిన పనులు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ నిలిచిపోయాయి కారణాలు ఏంటో తెలుసుకొని పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాను, వారితో ప్రతిరోజు సమీక్షిస్తుంటాను అని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మధురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఉప ముఖ్యమంత్రి కాగానే మధురలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసుకుందాం ఎన్నికల అప్పుడు ఎవరి సిద్ధాంతాలు వాళ్ళు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుదామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయి ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అందుకే ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తీసుకురాగలిగింది అన్నారు. ఇతర పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి కానీ మధిర ఎమ్మెల్యే ఏది చెప్తాడో అదే చేస్తారు అని నారాయణపురం ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మధుర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, గ్రంథాలయ ఉద్యమం వంటి వాటికోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర మధుర కి ఉంది ఈ నియోజకవర్గం ఆశామాషి నియోజకవర్గం కాదు అన్నారు. అనేకమంది నవ యువకులు ప్రాణత్యాగం చేయడంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల డిమాండ్ ను అర్థం చేసుకొని అవసరమైన బలం లేకున్నా శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రజా ప్రభుత్వం ప్రణాళిక అబద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు జమ చేసాం. రాష్ట్రంలో 1.95 కోట్ల కుటుంబాలు ఉంటే 96 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగడం లేదు అన్నారు. గతంలో రేషన్ షాపుకు బియ్యం రాగానే వాటిని బహిరంగ మార్కెట్లో అమ్ముకునే వారు అని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం 13500 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నాం సన్నధాన్యం సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. నారాయణపురం గ్రామంలో 455 విద్యుత్ మీటర్లు ఉండగా 365 మంది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. మీ అందరి పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం కేవలం నారాయణపురం గ్రామస్తుల పక్షాన 33.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. గోదావరి కృష్ణ నదిపై పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నీళ్లు పారితేనే గ్రామాలు పచ్చగా ఉంటాయి రైతులు కూలీలు బాగుంటారు గ్రామం బాగుంటేనే విద్య వైద్యం అన్ని రంగాలు బాగుంటాయని అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. లక్ష కోట్లతో కట్టిన కాలేశ్వరం కళ్ళముందే కూలిపోయింది అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు వనరులు కొల్లగొట్టి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తే తమ ప్రభుత్వం ఆర్థిక పాలన సంక్షేమ వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా సిద్ధం చేయాలని ఆలోచనతో ఉరుకులు పరుగులతో యావత్ క్యాబినెట్ పనిచేస్తుంది అన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఒక ఎమ్మెల్యేగా భావించి ఏ పనులు కావాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారం లేకపోయినా అధికారులు వేధించిన ఏదో ఒక రోజు అధికారం వస్తుంది అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని భావించి తనతో పాటు నడిచిన అందరూ తనకు గుర్తు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు తాను మొదటి నియోజకవర్గం అంతా పాదయాత్ర చేశాను ఈ నియోజకవర్గంలో ప్రతి అంగుళం తనకు తెలుసు అన్నారు. ఈ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తారు, ఎవరి పనితీరు ఏంటి, ఈ గ్రామంలో గుడి బడి ఎత్తిపోతల కరెంటు ప్రతి సమస్యను తాను రాసుకొని వాటిని తూచా తప్పకుండా పరిష్కరించేందుకు ప్రతిరోజు ప్రయత్నం

## ఆల్మట్టి ఎత్తు పెంచుతుంటే అడ్డుకోకుండా

# రేవంత్ రెడ్డి ఇంట్లో దాక్కున్నాడు

### అచంపేట బహిరంగ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ భాహిరంగ సభ

### పాల్గొన్న జిల్లా మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి

### హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి,ఎమ్మెల్యే విజయుడు

### ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్





**షాద్ నగర్, సెప్టెంబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి అచ్చంపేట 'జన గర్జన' సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి పాలమూరును ఎడారిగా మార్చే కర్నాటక కాంగ్రెస్ కుట్రలను అడ్డుకోకుండా నల్లమల్ల పులి అని చెప్పుకొనే రేవంత్ రెడ్డి, పిల్లిలాగా ఇంట్లో కూర్చున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 70 వేల కోట్లతో ఆల్మట్టి డ్యాం ఎత్తును మరో ఐదు మీటర్లు పెంచే కర్నాటక కాంగ్రెస్ కుట్ర ఫలిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చుక్క కృష్ణా నీరు కూడా రాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి నిర్మాణాన్నే ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత విధానాలను ఆయన ఎండగట్టారు. ఆల్మట్టి ఎత్తు పెరిగితే కొడంగల్ లిఫ్ట్, పాలమూరు ఎత్తిపోతలు, శ్రీశైలం డ్యాం నిరుపయోగంగా మారతాయని కేటీఆర్ హెచ్చరించారు. రాజోలిబండ కోసం 2001లో కేసీఆర్ పాదయాత్ర చేసినప్పుడు సుంకేసుల తూములను బాంబులతో పేలుస్తామన్న రాయలసీమ ఎమ్మెల్యేకు, వెయ్యి బాంబులతో మొత్తం బరాజ్ను తునాతునకలు చేస్తామని కేసీఆర్ ధీటుగా బదులిచ్చారని గుర్తుచేశారు. అలాంటి దమ్ము, తెగువ రేవంత్ రెడ్డికి లేవా అని ప్రశ్నించారు. దక్షిణ తెలంగాణను ఎండబెట్టే కుట్రలపై ఢిల్లీలో ఉన్న రాహుల్ గాంధీ, ఇక్కడ ఉన్న రేవంత్ రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి పదవి కాపాడుకునేందుకే రేవంత్ మౌనంగా ఉన్నారని చెప్పారు. ఏ రోజుకైనా తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది ఒక్క కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కర్ణాటక ముఖ్యమంత్రిని ఢిల్లీకి పిలిపించి రాహుల్ గాంధీతో మాట్లాడించి, ఆల్మట్టి ఎత్తు పెంపును ఆపించాలని సవాల్ విసిరారు. లేదంటే గులాబీ దండే స్వయంగా వెళ్లి అడ్డుకుంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి నల్లమల్ల పులి కాదని, ఆయనో నల్లమల్ల నక్క అని ఎద్దేవా చేసిన కేటీఆర్, కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కసుతో బీఆర్ఎస్ హయాంలో 90% పూర్తైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనపెట్టిందన్నారు. మిగిలిన 10% పనులను పూర్తి చేయడం లేదని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతో ఏ సంబంధం లేని జైపాల్ రెడ్డి పేరు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో అచ్చంపేట నియోజకవర్గంలోని 90 వేల ఎకరాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు నీళ్లిచ్చిందన్న కేటీఆర్, మరో 70 వేల ఎకరాలకు నీళ్లిచ్చేందుకు 1350 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కూడా మంజూరు చేసిందన్నారు. అచ్చంపేట బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఆ పథకాన్ని పూర్తి చేయకుండా పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్, రేవంత్ రెడ్డి తెలంగాణలోని ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేశారని కేటీఆర్ విమర్శించారు. అత్తకు రూ.4000, కోడలికి రూ.2,500 ఇస్తానని చెప్పి కుటుంబాల్లో చిచ్చుపెట్టారని, వృద్ధులకు రూ.4000 పెన్షన్ ఇవ్వకుండా రెండు నెలలు ఎగ్గొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ దోఖాను ప్రజలకు గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బకాయి కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామన్నారు. కల్యాణలక్ష్మి కింద 8 లక్షల మంది ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి 8 లక్షల తులాల బంగారం బాకీ పడ్డారని చెప్పారు. దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.44 వేలు బాకీ ఉన్నారని తెలిపారు. ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నేతలను ప్రజలు ఈ బాకీ కార్డు చూపించి నిలదీయాలని, ఇదే ప్రజల చేతిలోని బ్రహ్మాస్త్రమని అన్నారు. రియల్ ఎస్టేట్ దందాలతో వందల కోట్లు సంపాదిస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు రూ.5000 ఇచ్చినా, బాకీ డబ్బులు ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని సూచించారు.కాంగ్రెస్ నేతలు డబ్బులిచ్చి ప్రమాణాలు చేయించినా, ఉత్తుత్తి ప్రమాణాలు చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోయిన తెలంగాణ ప్రజలు నేడు గోస పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కనుమరుగైన యూరియా బస్తాల క్యూ లైన్లు మళ్లీ వచ్చాయని, లైన్లలో నిలబడి రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. యూరియా ఇవ్వకుండా, రైతుబంధు వేయకుండా, వడ్లకు బోనస్ ప్రకటించకుండా రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో నడుస్తున్నది కాంగ్రెస్–బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది సెప్టెంబర్ 27న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు చేసి, నోట్ల కట్టలు దొరికాయని ప్రచారం చేశారని, కానీ ఆయన కాంగ్రెస్‌లో చేరాక ఏడాది గడిచినా ఈడీ నోరు మెదపడం లేదని, ఇదే వారి అవగాహనకు నిదర్శనమని అన్నారు. ఈ రెండు పార్టీలను స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి తన పిచ్చి చేష్టలతో, దిగజారిన భాషతో తెలంగాణ పరువు తీస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒకరోజు పేద రైతుబిడ్డ అని, మరోరోజు పోలీస్ పటేల్ మనవడినని చెప్పే రేవంత్ రెడ్డిలో ఒక అపరిచితుడు ఉన్నాడని ఎద్దేవా చేశారు.'గుడ్లు పీకి గోటీలాడుతా', 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటూ ఆయన మాట్లాడుతున్న భాష చూస్తే అసహ్యం వేస్తుందన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూ తెలంగాణ పరువును బజారుకీడుస్తున్నారని, హామీలపై నిలదీస్తే 'నన్ను కోసుకు తింటారా?' అని మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. మాట తప్పిన రేవంత్ రెడ్డిని ఎన్నికల్లో రాజకీయంగా బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, అడ్డగోలు మాటలతో తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ సర్కార్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేటలో ఎవరో పార్టీ వీడారని బాధపడాల్సిన అవసరం లేదని, ప్రజల అభిమానం ఉన్న నాయకుడిని కేసీఆర్ త్వరలోనే పంపిస్తారని భరోసా ఇచ్చారు. తిరిగి కేసీఆర్ సీఎం కావాలంటే అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి అచ్చంపేటకు బయలుదేరిన కేటీఆర్‌కు దారి పొడవునా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.